క్లుప్తంగా

గ్రామీణాభివృద్ధే లక్ష్యం



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి

అనపర్తి: గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం ద్వారా గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని రామవరంలో గడప గడపకూ మన ప్రభుత్వం, 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ గిరడా గంగాభవానీతో కలిసి గురువారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన రూ.40 లక్షలతో రామవరంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గొలుగూరి గౌతమి, నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గొలుగూరి గోవిందరెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి నల్లమిల్లి వెంకటరెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు లంక అవ్వమ్మ, జుత్తుక సత్యవేణి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడిమెట్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భోజనం వితరణ



భోజనం అందజేస్తున్న సేవాసమితి సభ్యుడు

సీతానగరం: చినకొండేపూడిలోని శ్రీషిర్డీ సాయిబాబా వసతి మందిరం ఆధ్వర్యంలో గురువారం నిరుపేదలకు భోజనం అందజేశారు. దాతలు డాక్టర్ ఘంటా గణేశ్వరరావు, రత్నం దంపతుల సహకారంతో సుమారు 150 మంది వితరణ చేశారు. సేవా సమితి సభ్యులు నేరుగా పేదలకు ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు.

525 క్యూసెక్కులు విడుదల

సీతానగరం: పురుషోత్తపట్నంలోని తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం నుంచి మెట్ట ప్రాంత పంట భూములకు 525 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేశామని జలవనరులశాఖ డీఈ వెంకట్రావు గురువారం తెలిపారు. పుష్కర–1 నుంచి రెండు మోటార్లు, పుష్కర–2 నుంచి ఒక మోటార్ ద్వారా నీరు వదిలామన్నారు. ప్రస్తుతం గోదావరి నీటి మట్టం 19.8 మీటర్లు ఉందన్నారు.

పొలంబడిని సద్వినియోగం చేసుకోవాలి

పెదపూడి: ప్రతి రైతు పొలంబడి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారి టీవీఆర్ మణిదీప్ అన్నారు. దోమాడ గ్రామంలో గురువారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని పొలంబడి కార్యక్రమం ఏ విధంగా అమలు చేస్తున్నారో రైతులను అడిగి తెలుసుకున్నారు. వరి పంటలో వచ్చే తెగుళ్లు, చీడపీడలు, వాటి యాజమాన్య పద్ధతులను వివరించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు ఎలా సాధించాలో మెళకువలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దేవ గుప్తాపు శ్రీను, రైతులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ గ్రామ సభలు

సీతానగరం: మండలంలోని కాటవరం, సింగవరం, ఇనుగంటివారిపేట సచివాలయాల వద్ద ఎస్‌ఆర్‌ఈజీఎస్ సోషల్ ఆడిట్ 2022–23 గ్రామ సభలను నిర్వహించారు. పంటబోదెలు, పంట కాలువల్లో పూడికతీత, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడం, గుంటలు పటిష్టపర్చడం, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, సచివాలయ భవనాలకు కాటవరంలో రూ 36. లక్షలు, సింగవరంలో రూ.45 లక్షలు, ఇనుగంటివారిపేటలో రూ.39 లక్షలు ఖర్చు చేశారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ వి.అవినాష్, పంచాయతీ కార్యదర్శులు స్టీఫెన్, మునిదీప్తి, ఏపీవో కె.నాగశేషవేణి, టీఏ అంజనీకుమార్ పాల్గొన్నారు.

నేడు ఊలపల్లిలో గడప గడపకూ...

బిక్కవోలు: మండలంలోని ఊలపల్లిలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాదరెడ్డి గురువారం తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తారన్నారు. కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు తరలిరావాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రంగంపేట: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్టు ఎస్‌ఐ టి.రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో బిక్కవోలుకు చెందిన మానుకొండ విష్ణురెడ్డి(52) తన స్నేహితుడు ముసిరి వెంకటరమణతో కలిసి మోటార్ సైకిల్‌పై వెళుతూ సింగంపల్లి వద్ద కల్వర్టును ఢీకొట్టాడు. విష్ణురెడ్డికి బలమైన గాయాలవ్వడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

రైతుల సేవలో.. లాభాల బాటలో..

- కోరుకొండ సొసైటీకి జిల్లా ఉత్తమ అవార్డు
- నేడు సీఎం జగన్ చేతుల మీదుగా అందుకోనున్న ప్రతినిధులు



కోరుకొండలోని సొసైటీ భవనం

మధురపూడి: గ్రామీణ ప్రాంత రైతులకు రుణ పరపతి సహకారం అందజేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సేవలతో పాటు, లాభాల్లోనూ ముందంజలోకి వెళ్తున్నాయి. ఈ మేరకు కోరుకొండ సొసైటీకి బెస్ట్ అవార్డు దక్కింది. జిల్లా స్థాయిలో ఎంపికైన సొసైటీల్లో ఇది ప్రథమ స్థానాన్ని సాధించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 298 సంఘాల్లో కోరుకొండకు ప్రథమస్థానం లభించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ముఖ్యమంతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా సొసైటీ ప్రతినిధులు అవార్డును అందుకోనున్నారు. దీనిపై ఈ ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కోరుకొండ సొసైటీ త్వరలో రైతులకు డివిడెండ్లు పంపిణీ చేయడానికి సిద్ధమవుతోంది. వచ్చిన లాభాల్లోని 15 శాతాన్ని సభ్యులకు అందజేసేందుకు సిద్ధమైంది. ఉమ్మడి తూర్పుగోదారి జిల్లా కాకినాడ (డీసీసీబీ) డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంకు పరిధిలో 298 పీఏసీఎస్‌లు ఉన్నాయి. వీటిలో కోరుకొండ సొసైటీకి ప్రథమ, వల్లూరి సొసైటీకి ద్వితీయ, కడియపులంక సొసైటీకి తృతీయస్థానాలు దక్కాయి.

ఎన్నో ఏళ్లుగా సేవలు

మెట్ట ప్రాంతమైన కోరుకొండ మండలంలోని మారుమూల గ్రామాలకు ఎన్నో సంవత్సరాలుగా కోరుకొండ సొసైటీ సేవలందిస్తోంది. 3,200 మంది సభ్యులున్న ఈ సొసైటీ మండలంలోనే పెద్దది. గాదరాడ, రాజవరం, కణుపూరు, నర్సాపురం, జంబూపట్నం, పశ్చిమగానుగూడెం, కాపవరం, కోరుకొండ, బుచ్చెంపేట గ్రామాల్లోని రైతులకు సేవలందిస్తోంది. ప్రస్తుతం సంఘం రూ.44.97 కోట్ల టర్నోవర్ సాధించింది. రుణాలుగా రూ.44,15,57,000 అందజేసింది. ప్రస్తుత పాలకవర్గం 17–07–21న బాధ్యతలు చేపట్టింది. ఆనాటికి వ్యాపార టర్నోవర్ రూ.28.22 కోట్లు ఉంది. కోరుకొండ పీఏసీఎస్ రైతులకు సేవలు అందించడంలో ముందజలో ఉంది. నిబంధనలను పాటిస్తూ రైతులకు రుణాలు అందజేస్తోంది. .

రైతాంగానికి భరోసా

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతాంగానికి భరోసాగా నిలిచాయి. వాణిజ్య బ్యాంకుల తరహాలో అధిక వడ్డీలకు కాకుండా, తక్కువ వడ్డీకి రుణ సదుపాయం కల్పిస్తున్నాయి. సేవాదృక్పథంతో పనిచేస్తున్నాయి. మెరుగైన పనితీరును కనబర్చిన కోరుకొండ సొసైటీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ప్రత్యేకతను చాటుకుని ప్రథమస్థానం సాధించింది.

త్వరలో డివిడెండ్లు



ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రోత్సాహం, సంఘంలోని కార్యనిర్వాహక కార్యదర్శి, సిబ్బంది పనితీరు బాగుండటంతో త్వరలో రైతులకు డివిడెండ్లు అందజేస్తాం. సంఘం ఉత్తమ సొసైటీగా ఎంపికైంది. నేను చైర్ పర్సన్‌గా, జాజుల నాగేశ్వరరావు, సానబోయిన మణి మల్లేశ్వరి పర్సన్లుగా ఎంపికైన మా పాలకవర్గం ముందులో ఇబ్బంది పడ్డాం. కార్యనిర్వాహక కార్యదర్శి, సిబ్బంది పనితీరుతో మెరుగయ్యాము.

– మారిశెట్టి తేజోవీరన్న నాయుడు, చైర్ పర్సన్, కోరుకొండ

ఆనందంగా ఉంది



కోరుకొండ సొసైటీ లాభాల్లోని 15 శాతం డివిడెండ్లుగా పంపిణీ చేసే కార్యక్రమం బాగుంది. రైతాంగానికి చేయూతగా ఉంటుంది. అలాగా రాజానగరం నియోజకవర్గంలో గతంలో కాటవరం సొసైటీ రాష్ట్ర స్థాయిలో స్థానాన్ని దక్కించుకోగా, నేడు కోరుకొండ సొసైటీకి ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కడం ఆనందంగా ఉంది.

– కడియాల పాపారావు, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు

ఆయిల్‌పామ్ పంటతో అభివృద్ధి



బలభద్రపురంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

బిక్కవోలు: ఆయిల్ పామ్ పంటతో రైతులు అభివృద్ధి చెందడం ఖాయమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవంలో భాగంగా మండలంలోని బలభద్రపురం గ్రామంలో రైతు కర్రి అలివేలుమంగ పొలంలో ఆయిల్ పామ్ మొక్కలను ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశం నూనె గింజలను దిగుమతి చేసుకుంటుందని, అందుకే ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెరగాల్సిన అవసరముందన్నారు. ఆయిల్ పామ్ కంపెనీలు రైతులకు ఇవ్వాల్సిన రాయితీలన్నీ సకాలంలో అందజేయాలన్నారు. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పెద్దాపురం ఏజీఎం పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంట లాభదాయకతను వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీహెచ్ఏ సీహెచ్ శ్రీనివాసరావు, ఉమ్మడి ఏపీ ఆయిల్‌పామ్ రైతుల మాజీ అధ్యక్షుడు సత్తి రామారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సబెళ్ల కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు లంక చంద్రన్న, సర్పంచ్ బుంగా రామారావు, ఉద్యాన అధికారి కె.దివ్యశ్రీ, రైతు రిమ్మలపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి జగనన్న



ఊలపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూరానారాయణరెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- ఊలపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం

బిక్కవోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల సారథిగా నిలిచారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ఊలపల్లి గ్రామంలో గురువారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల రూపంలో రాక్షస పాలన చేశారన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. గ్రామంలో నిర్మించిన సచివాలయం భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండారు రమ్య, ఎంపీటీసీ బండారు శివ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ, మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి, వైస్ ఎంపీపీ పెంకే మంగయ్యమ్మ, మాజీ ఎంపీటీసీ నెక్కల రామారావు, బొడ రాజుబాబు, గుళ్లపల్లి రాంబాబు, బండారు భాగలక్ష్మి, గొర్రిపోటి శ్రీను, బండారు వీరబాబు, గోపి పాల్గొన్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ పంపిణీ



రంగంపేటలో అయ్యప్పకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ శ్రీనివాస్

రంగంపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ల పంపిణీ మండలంలో జోరుగా సాగింది. మంగళవారం ఒకటో తేదీ కావడంతో తెల్లావారుజాము నుంచే మండలంలోని అన్ని గ్రామాల వీధుల్లో సందడి వాతావరణం నెలకొంది. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి అర్హులకు పింఛన్లు అందించారు. రంగంపేట మండలం ముకుందవరం గ్రామానికి చెందిన నాగులపల్లి వెంకట్రావు అనే వృద్ధుడు ఇటీవల అనారోగ్యంతో రాయవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో వలంటీర్ అరుద్రోలు గంగాభవాని గురువారం ఉదయమే రాయవరంలోని ఆసుపత్రికి వెళ్లి బయోమెట్రిక్ తీసుకుని అతనికి పింఛను సొమ్ము అందించింది. దీంతో వెంకట్రావు కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

40 కిలోమీటర్లు వెళ్లి పింఛన్ పంపిణీ

సీతానగరం: కూనవరానికి చెందిన గ్రామ వలంటీర్ దూలం శ్రీనివాస్ 40 కిలోమీటర్ల దూరంలోని రంగంపేటకు వెళ్లి దివ్యాంగుడైన జలామతుల అయ్యప్పకు పింఛన్ పంపిణీ చేశాడు. రంగపేటకు చెందిన అయ్యప్ప రెండేళ్లుగా కూనవరంలో ఉంటున్నాడు. పక్షవాతంతో రెండు కాళ్లు, చేతులు పనిచేయవు. అయితే పది రోజుల క్రితం సొంత గ్రామమైన రంగంపేటకు వెళ్లాడు. దీంతో వలంటర్ ఆ గ్రామానికి వెళ్లి లబ్ధిదారుడికి పింఛన్ అందజేశాడు.



ఆసుపత్రిలో పింఛను అందజేస్తున్న వలంటీర్ గంగాభవాని

వైఎస్సార్ పోషణ కిట్ల పంపిణీ



దోసకాయలపల్లిలో కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు



మల్లవరంలో బాలింతలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేస్తున్న అధికారులు

మధురపూడి: కోరుకొండ మండలంలో గురువారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల (టేక్‌హోం రేషన్)ను పంపిణీ చేశారు. ఆయన గ్రామాల్లోని ప్రముఖుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీఓ ఝాన్సీరాణి మాట్లాడుతూ కోరుకొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి మూడు మండలాల్లోని 228 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1,443 మంది గర్భిణులు, 1,293 మంది బాలింతలకు సరకులు అందజేసినట్టు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, కోరుకొండ జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ కోరుకొండ మండలం కో కన్వీనర్ గణేశుల పోసి, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కడియాల పాపారావు, కోటికేశవరం సర్పంచ్ ముడే సింధూదివ్య, కోటి ఎంపీటీసీ గట్టి ప్రసాద్, నాయకులు చాటపర్తి దుర్గారావు, మద్దాల రమణ, ఇండులమెల్లి సత్యనారాయణ, మేకా నెహ్రూరాజు, దున్నా రాజు, కొవ్వాడ రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

సీతానగరం: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ మండల కో కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు అన్నారు. కాటవరం అంగన్‌వాడీ సెంటర్–2లో అంగన్‌వాడీ టీచర్ అప్పికొండ నాగదుర్గ ఆధ్వర్యంలో గురువారం కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఇందిరా భారతి, పార్టీ మండల కో కన్వీనర్ శ్రీహరిబాబు, సర్పంచ్ గొంతిన సత్యవేణి, ఉప సర్పంచ్ కోన రామకృష్ణ, ఎంపీటీసీ తాడిపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొని గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బూరుగపల్లి బంగారయ్య, సేనాపతుల అప్పారావు, బొల్లి సత్యనారాయణ, నీలం వీర్రాజు, జాస్తి సతీష్ పాల్గొన్నారు.



వైఎస్సార్ పోషణ కిట్ల పంపిణీలో పాల్గొన్న ప్రముఖులు

పౌష్టికాహార కిట్ల పంపిణీ

గోకవరం: మండలంలోని మల్లవరంలో గర్భిణులు, బాలింతలకు గురువారం పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రమ్మ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు వీటిని అందజేశారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఐ.అర్జునరావు, వైస్ ఎంపీపీ గోకాడ చిట్టిబాబు, వైఎస్సార్ సీపీ నాయకుడు పి.కల్యాణం పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజారంజక పాలన

- అందరి సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం
- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



కలవచర్లలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజారంజక పాలన జరుగుతోందని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని కలవచర్లలో మూడోరోజు గురువారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా రాజా ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై లబ్ధిదారులను ఆరా తీశారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఈ గ్రామంలో అభివృద్ధి పనులకు కేవలం రూ.13 లక్షలు కేటాయిస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన నాలుగేళ్లలో రూ.5.30 కోట్లు ఖర్చు చేశామన్నారు. అడిగిన వారికి కాదనకుండా అర్హత ఉంటే చాలు పనులు జరుగుతున్నాయన్నారు. కుల, మతాలు, పార్టీల రంగులు చూడకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకుని పథకాలు అందజేస్తున్నామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. గ్రామంలోని శెట్టిబలిజపేటలో రూ.12.50 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైనేజీలు, రోడ్ల పనులకు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు అడబాల చినబాబు, నాయకులు దంతులూరి రఘువర్మ, పూడి పెదకాపు, కమిడి కష్ణ, చింతా శ్రీను, పసుపులేటి వాసు, చల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల జాబితా పరిశీలన



రామేశ్వరం సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ సుభాష్

పెదపూడి: ఓటర్ల జాబితాను నిబంధనల ప్రకారం పక్కాగా పరిశీలించాలని తహసీల్దార్ టి.సుభాష్ అన్నారు. పెదపూడి, రామేశ్వరం, ఏపీత్రయం గ్రామాల్లో గురువారం బీఎల్‌ఓలు, ఇతర అధికారుల చేస్తున్న ఓటర్ల జాబిత సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలనలో ఏమైనా మార్పులు, సవరణలు ఉంటే వెంటనే దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. సిబ్బంది ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రామేశ్వరం సచివాలయంలో బీఎల్‌ఓలు, ఇతర అధికారులతో గ్రామంలోని ఓటర్ల జాబితా పరిశీలనపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ త్రివేణి, వీఆర్వో కరెడ్ల రమేష్, సిబ్బంది ఉన్నారు.

మత్స్యకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం



లబ్ధిదారుడిని సన్మానించి వ్యాన్ అందజేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



షిర్డీసాయి విద్యాసంస్థలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ప్రోత్సాహకాలను అందిస్తోందని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా మండలంలోని సీతారామపురానికి చెందిన సూరపురెడ్డి వెంకన్నస్వామికి మంజూరైన టాటా మోటార్స్ వ్యాన్‌ను ఎమ్మెల్యే గురువారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల అభివృద్ధికి తీసుకుంటున్న శ్రద్ధపై హర్షం వ్యక్తం చేశారు. వ్యాన్ ఖరీదు రూ.12,12,507 కాగా రూ. 4.40 లక్షలు (40 శాతం) రాయితీ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు, తనిఖీ అధికారి కె.హరీష్, విస్తరణాధికారి జి.సూర్య పాల్గొన్నారు.

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

కంబాలచెరువు: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పిలుపునిచ్చారు. షిర్డీసాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం జరిగిన స్టార్ గ్రూప్ ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యార్జన చేసి ఉత్తమ పౌరులుగా ఎదగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించేందుకు షిర్డీసాయి విద్యాసంస్థలు చేస్తున్న కృషిని అభినందించారు. మరో అతిథి, వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గుడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యాసంస్థల చైర్మన్ తంబాబత్తుల శ్రీధర్, డైరెక్టర్ టి.శ్రీవిద్య, ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి



రంగంపేట ఇన్‌చార్జి తహసీల్దార్ దొరకయ్యకు వినతి పత్రం అందజేస్తున్న పాస్టర్లు



రాజానగరంలో నిరసన ప్రదర్శన

రంగంపేట: మణిపూర్ ఘటనల్లో బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మండలంలోని క్రైస్తవ సంఘాల పాస్టర్ల ఆధ్వర్యంలో గురువారం రంగంపేట మెయిన్ రోడ్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ ఎం.దొరకయ్యకు వినతి పత్రం అందించారు. అనంతరం పలువురు పాస్టర్లు మాట్లాడుతూ మణిపూర్‌లో అమాయకుల ప్రాణాలను బలిగొనడం దారుణమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు కె.కృష్ణంరాజు, మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, అడపా అరుణ్‌కుమార్, చక్రవర్తి, అడపా విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలపై నిరసన

రాజానగరం: మణిపూర్ ఘటనలను నిరసిస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం రాజానగరంలో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మణిపూర్ ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలని, కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.దుర్గాప్రసాద్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జె.సత్తిబాబు, పాస్టర్ల అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రాజు పాల్గొన్నారు.